## జాతకం

**పేరు: పావుశెట్టి శ్రీనివాస్**
**పుట్టిన ఊరు: ఘనాపూర్(ములుగు), వరంగల్ జిల్లా**
**ప్రశ్న: మేడమ్‌గారు! మా అమ్మాయి పుట్టిన తేది: 04-03-2012, రా॥ 08:13 ని॥, వరంగల్. మా అమ్మాయి జాతకం చెప్పగలరు.**

చిన్నపిల్లలకి 12 ఏళ్ళు వచ్చే వరకూ బాలారిష్ట దోషాలు ప్రసక్తే మాట్లాడతారు. 'అర్ధాష్టమశని' పైగా రాహువుతో కలయిక ప్రస్తుతం 2014 నవంబర్ దాకా ఉంది. ఒకసారి నవగ్రహజప ము మంచిది. అన్ని విధాల అభివృద్ధి ఉంటుంది. ఆ అమ్మాయికి...

★ ప్రతి గురువారం దేవాలయ సందర్శన
★ డైమండ్ లాకెట్ పెద్ద అయ్యాక వెయ్యండి
★ దుర్గా శ్లోకాలు మొ॥ వినిపించటం మేలు
★ 'ఈశాన్యం' అంతగా పనికి రాదు

ఈ చిన్న చిన్న పనులు చేయండి మంచి ఫలితాలుంటాయి.

★★★

**పేరు: బి. ప్రేమ్‌కుమార్**
**పుట్టినతేది: 27-05-1979, ఉదయం॥ 04:05ని॥**
**పుట్టిన ప్రదేశం: వారాసిగూడ, సికింద్రాబాద్**
**ప్రశ్న: మేడమ్, నాకు ఇప్పుడు మంచి ఉద్యోగం లేదు. నేను ఎప్పుడు మంచిగా సెటిల్ అవుతాను.**

మీకు జూన్ 2014 లోపలే మంచి జాబ్ వచ్చే అవకాశాలున్నాయి. కానీ కొన్ని పరిహారాలు పాటించటం మేలు.

★ ఇంద్రనీలము కుడిచేతి మధ్యవేలుకి ధరించండి 1 కేరెట్‌పైన
★ ప్రతి ఆదివారము దేవాలయ సందర్శన
★ తూర్పు ముఖము అంతగా పనికిరాదు
★ పడమర, ఉత్తరము మంచి దిక్కులు ఇవి పాటించి చూడండి.

★★★

**పేరు: శ్రీను కేశవరపు**
**పుట్టినతేది: 14-01-1991, ఉదయం: 04-15ని॥**
**ప్రశ్న: మేడమ్, నా జాతకం చెప్పగలరు.**

మీకు కావాల్సిన ప్రశ్నను ప్రత్యేకంగా అడగాలి. కానీ జాతకము చెప్పాలి అంటే పర్సనల్ అపాయింట్‌మెంట్ తీసుకొని సంప్రదిస్తే జాతక ము పూర్తిగా చెప్పగలము. జాతక చక్రములో 12 భావాలుం టాయి. ఒక్క భావాన్ని బట్టి ఒక్కో ఫలితాలు ఆధారపడి ఉంటుంది. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, గృహం మరియు సంపాదన మొదలగున్నవి అంశాలు అన్నీ కలిపి చెప్పటము 'జాతకము' అంటే మీకు కావాల్సిన ఒక అంశాన్ని ప్రత్యేకంగా అడిగితే మేము చెప్పటానికి వీలుంటుంది. ఇది మీకే కాదు, ఇలా అడిగే వారందరికి మేము చెప్పే సమాధానం ఇదే... ప్రత్యేకంగా పర్సనల్ అపాయింట్‌మెంట్ ద్వారా కల్సి సందేహనివృత్తి చేసుకోండి!



డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

### ఆలయాలను సందర్శించండి!

★★★

**పేరు: గదలే సంగీత**
**పుట్టినతేది: 08-03-1969, ఉదయం॥ 11:00 ని॥**
**పుట్టినతేది: సూర్యాపేట, నల్గొండ జిల్లా**
**ప్రశ్న: మేడమ్, నా జాతకము తెలుసు కోవాలనుకుంటున్నాను.**

జాతకములో ఏమి ప్రత్యేకమైన విషయము కావాలో మీరు తెలియచెయలేదు. మీ ప్రశ్న ఏమీ అడగాలనుకుంటున్నారో వివరంగా చెప్పండి. మీకు ప్రస్తుతం ఏలినాటి శని నడుస్తున్న రీత్యా చేస్తున్న పనులలో, ఆలోచనలలో, ఆశించిన ఫలితాలు తక్కువగా వుండే సూచనలు. శని, జపము, హోమం చేయండి కాలం, శ్రమ, ధనము వృధా కాకుండ... సుమంతో సుమంతో శ్రీ కేర్తవీర్యార్జునాయనమః అన్న శ్లోకాన్ని నిత్యము గంట పఠించండి.

★★★

**పేరు: పిల్లా గణపతి కుమార్**
**పుట్టినతేది: 03-03-1955, రా॥ 12.35(ఉదయం)**
**పుట్టిన ఊరు: విజయవాడ**
**ప్రశ్న: మేడమ్, నా కొడుకు, కూతురు పెళ్ళిళ్ళు చేసుకొని దూరంగా ఉంటున్నారు. వారు నాతో ఆప్యాయతగా ఉండగలరా? (ఎందుకంటే నేను రెండోపెళ్ళి చేసుకొన్నాను)**

పంచమభావము ప్రస్తుతము కొంచెం గ్రహదోషములతో వున్న రీత్యా కనీసం 2014 నవంబర్ దాకా ముఖ్యంగా 2014 జులై దాకా నడిచే సమయంలో వారితో కొంచెం అవగాహ నాలోపము ఉంటుంది. ఆ తరువాత పర్వాలేదు. అయినా మీరు పరిహారలు పాటించడం మేలు.

పరిహారాలు:
★ 'పశ్చిమ వాయువ్యం' పనికిరాదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................
పుట్టిన తేదీ : ..................................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, (Near) Ayappa Society, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## 11-4-2014 నుండి 17-4-2014 రాశిఫలం



### మేషరాశి

పభుత్వోద్యోగుల హోదా పెరుగుతుంది. రాజకీయ నాయకులకి పేరు ప్రతిష్టలు. వాక్చాతుర్యంతో కుటుంబ సమస్యలు పరిష్కారము. కోర్టు సమస్యలు పరిష్కరించి రావాల్సిన ధనము వస్తుంది. బంధువుల సంబంధ శుభకార్యాలలో పాల్గొనటం, ఆత్మీయుల కలయికలు ఆనందంగా.



### వృషభరాశి

వృషభం : వ్యాపారాభివృద్ధికి నూతన ఆలోచనలు, క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు. వ్యక్తిగత అభివృద్ధికై ప్రయత్నాలు. దూరప్రాంత మిత్రుల సహకారము. దీర్ఘకాలంగా పెట్టిన పెట్టుబడులు లాభంగా తిరిగి రావటము. శుభకార్యాల నిమిత్తము ధన సమకూర్పు.



### మిథునరాశి

సంఘంలో పేరు ప్రతిష్టలున్న వ్యక్తుల కలయిక, సహకారము, దైవభక్తి పెరుగుదల, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన, బంధువుల ఇంట రెండు, మూడు రోజులు బస చేస్తారు. అధికారులైన మిత్రుల సహకారముంటుంది. ప్రేమికుల మధ్య అవగాహనా లోపము, స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు.




### కర్కాటక రాశి

ఆలోచనలు అమలుపరుస్తారు, నూతన ఒప్పందాలు లభిస్తాయి, మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు, వాహనముల వలన ప్రమాదములు, ఇబ్బందులు, గృహంలో విలువైన వస్తువులు పోవుట, మనశ్శాంతి లేకపోవుట, వృత్తిలో అదనపు ఆదాయం భాధ్యతలు పెరుగుతాయి.



### సింహ రాశి

భార్యతరపు బంధువులతో విరోధాలు విందు వినోదాలలో పాల్గొంటారు. వృత్తిలో అదనపు ఆదాయము లభిస్తుంది. పిల్లలు ఉన్నత విద్య కొరకై దూరప్రాంతము వెళ్ళే అవకాశము వస్తుంది. చిట్‌ఫండ్స్, షేర్స్‌పై, ఇన్సూరెన్స్ మొదలైన వానిపై లాభము కలుగుతుంది.



### కన్య రాశి

జీవితభాగస్వామికి ఉన్నత ఉద్యోగావకాశాలు. కంప్యూటర్, బ్యాంకింగ్ రంగాలవారికి నూతన ఉద్యోగావకాశాలు. స్త్రీలకి వ్యక్తిగత ప్రతిభను పెంచే ప్రయత్నము, ప్రతిభకు తగిన గుర్తింపు, మాతృవర్గీయులకి సహాయసహకారములు ఆర్థికముగా.



### తుల రాశి

స్త్రీలకు ఉద్యోగవకాశాలు, క్రొత్త కోర్సులు నేర్చుకునే ప్రయత్నాలు, స్త్రీలతో విరోధాలు, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. ఆకస్మిక ధనలాభము కలుగుతుంది. వాహనాలు మొదలగునవి రిపేరు చేస్తారు. జీవిత భాగస్వామితో ధననష్టము, ఎడబాటు, చికాకులు.



### వృశ్చిక రాశి

మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. తండ్రిగారి వృత్తిలో హోదా పెరుగుతుంది. ఇతరుల మాటలు నమ్మి మోసపోతారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.



### ధనస్సు రాశి

వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చెయ్యటము, జీవిత భాగస్వామికి అనారోగ్యము, పరిచయంలేని వ్యక్తులతో మోసాలు, తండ్రిగారి పేరు ప్రతిష్టలు పెరగటము, వృత్తిలో ఇతరుల జోక్యములో అసహనమునకు గురికావటము, స్పెక్యులేషన్‌లో నష్టాలు సరైన నిర్ణయాలు లేక ముఖ్యమైన విషయాలు వాయిదా!



### మకర రాశి

గృహములో విలువైన వస్తువులు పోతాయి. కంప్యూటర్, ఫైనాన్స్, బ్యాంకింగ్ వారికి నూతన ఉద్యోగ అవకాశాలు. స్థిరాస్తుల విలువ పెరిగి వాటిపై ఆదాయము లభ్యము. విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరిగి గుర్తింపు. న్యాయవాదుల, వైద్యుల ఫీజులు చెల్లిస్తారు.



### కుంభ రాశి

గృహము మారే ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గర బంధువులని కలుస్తారు, పోటీలో విజయము, అధికారంలో వున్న వ్యక్తులతో పరిచయం. రాజకీయ నాయకుల సహకారము కోరుతారు, విలువైన వస్తువులు పోవటం, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.



### మీన రాశి

కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు, వివాహ ప్రయత్నాలు వాయిదా పడటము, నూతన ఒప్పందాలు చేసుకోవటము, ఋణాలు వసూలు కావటము, స్థిరాస్తులభివృద్ధికి కృషి చేయటము, వృత్తిలో అధికశ్రమ, ఆందోళన కలిగించే వార్తలు వినటము.



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది -మహాత్మాగాంధీ